


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 24 । ఏప్రిల్ 2024 । పేజీలు : 8


## నేడు సీఎం రేవంత్ రెడ్డి రాక

2 లో



ఎన్నికల బహిరంగ సభలో ప్రసంగం
సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాకు వస్తుండటంతో
భారీ ఏర్పాట్లు
కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

# 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి



రేవంత్ హైటెన్షన్ వైర్‌లో కరెంటు లేదు
పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు
కడియం శ్రీహరిది నయ వంచన, ద్రోహం
బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: 420 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ అన్నారు. మంగ ళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మిగతా 2లో..

---

నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో

## కూలుతున్న బ్రిడ్జిలు

నిర్మాణంలో ఉన్న ఒడేడు గర్మిళ్లపల్లి మానేరు వాగు బ్రిడ్జి గాలికి కూలిపోయింది
మామూళ్ల మత్తులో అభివృద్ధిని మరిచిన సంబంధిత అధికారులు



8 లో



కాంగ్రెస్ వస్తే కరువే...

## ప్రజల గొంతుకనై ప్రశ్నిస్తా

గ్యారంటీ లేని హామీలపై దొంగ ప్రమాణాలు
రైతును నమ్ముకుని ఓట్లడగుతుంది బిఆర్ఎస్ పార్టీ
బిఆర్ఎస్ శ్రేణులతో భారీ ర్యాలీ
హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
నామినేషన్ దాఖలు చేసిన మాలోత్ కవిత

7 లో

## వరంగల్ రెవెన్యూ జిల్లాలో ఒక ఆగ్జిలరి పోలింగ్ కేంద్రం మంజూరు

రెండు పోలింగ్ కేంద్రాల మార్పులు

8 లో



# నేడు సీఎం రేవంత్ రెడ్డి రాక

## సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు కడియం, రేవూరి, నాగరాజు, సిపి అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హనుమకొండ జిల్లాకు రానున్నారు. సీఎం గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి ఆయన పార్లమెంట్ ఎన్నికల ప్రచార నిమిత్తం జిల్లాకు వస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక సంద ర్భంగా గ్రేటర్ ముస్తాబైంది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మడికొండ లోని మైదానం సిద్ధం చేశారు. వరంగల్ లోక్ సభ పరిధిలోని ఆయా నియోజకవర్గాల నుంచి జన సమీకరణకు శ్రమిస్తున్నారు.అసెంబ్లీ వారిగా బహిరంగ సభ కు తరలిం చేందుకు ఏర్పాట్లు చేశారు. జనాలను తరలించే బాధ్యత ఆయా ప్రాంతాల ఎమ్మెల్యే లు, ముఖ్య నాయకులకు అప్పగిం చారు. అంతేకాకుండా వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో కలిసి ఎంపి అభ్యర్థి కడియం కావ్య ఉదయం నామినేషన్ వేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు మడికొండ ఈనా డు ఆఫీస్ ఎదురుగా జరిగే భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజ రై ప్రసంగిస్తారు. కాగా సభ ఏర్పాట్ల ను వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు, ఎమ్మెల్యేలు, సిపి అంబర్ కిషోర్ ఝా ప్రజాప్రతినిధుల తో కలిసి పరిశీలించారు. బహిరంగ సభకు ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మం త్రులు కొండా సురేఖ, సీతక్క, ఎన్నికల పరిశీలకులు మంత్రి శ్రీధర్ బాబు , పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మె ల్యేలు, జిల్లా అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరవుతున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా సుమారు లక్ష మంది పాల్గొనున్నట్లు తెలిపారు.సభకు తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్....**

అసెంబ్లీ ఎన్నికల తరువాత జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. అధికారం లోకి వచ్చాక జరుగుతున్న సభ కావడంతో కాంగ్రెస్ శ్రేణులు జోష్ లో మునిగి పోయాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారిగా జిల్లాకు వస్తుండటంతో ఆయన కు ఘన స్వాగతం పలికేందుకు



భారీ ఏర్పాట్లు చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి లక్ష మంది పాల్గొనేలాఏర్పాట్లు చేసినట్లు కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రసంగిస్తారు. సభ అనంతరం తిరిగి హైదరాబాద్ కు 2వెళ్లుతారు. సీఎం రాక సందర్భంగా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సీఎం భద్రతా అధికారులతో పాటు స్థానిక పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. సీఎం సభతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

**సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు, సిపి అంబర్ కిషోర్ ఝా**

బుధవారం(నేటి) మధ్యాహ్నం మూడు గంటలకు మడికొండ ఈనాడు ఆఫీస్ ఎదురుగా నిర్వహిం చనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. వారి వెంట పోలీస్ అధికారులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## మహబూబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కవిత నామినేషన్ దాఖలు



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 23,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి మాజీ ఎంపీ మాలోత్ కవిత మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. కవిత నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఇల్లందు నుంచి భారీ సంఖ్యలో నేతలు తరలి వెళ్లారు. మాజీ ఎంపీ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల జిల్లా నోడల్ అధికారికి అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ నాయక్ తో పాటు రేగ కాంతారావు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



పరకాల, ఏప్రిల్ 23, సూర్య న్యూస్: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా పరకాల లో మారిన పోలింగ్ కేంద్రాలైన రాజీపేట అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన 47, ఉర్దూ మీడియం పాఠశాలలోని 48, 50 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల తేదీన ఓటర్లు ఇబ్బందులు పడకుండా తాగునీరు, విద్యుత్, ర్యాంపు, తదితర సదుపాయాలను ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ భాస్కర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో ఛాంబర్లో ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ భాస్కర్, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఈవిఎం లను భద్రపరిచేందుకు సిద్ధం చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేశారనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరకాల పురపాలక కమిషనర్ నర్సింగం, ఎంపీడీవో ఆంజనేయులు, పాల్గొన్నారు.



## చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు



పరకాల, ఏప్రిల్ 23, సూర్య న్యూస్: లోకసభ ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు ప్రకటి స్తున్న తమ ఎన్నికల ప్రణా ళికలలో చట్టసభలలో బీసీల కు 50 శాతం రిజర్వేషన్ల ను చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. 77 సంవత్సరాల స్వాతంత్రానంతరం కూడా దేశంలో బీసీ, ఎస్సీ ,ఎస్టీ, పీడిత తాడిత వర్గాలు అణచివేతకు గురవుతున్నారన్నారు. బీసీలు సామాజికంగా ఆర్థికంగా, రాజకీ యంగా, విద్య, వ్యాపార, వాణిజ్య మొదలైన అన్ని రంగాల్లో వెనుకబడి ఉండ టానికి రాజ్యాధికారంలో సరైన వాటా లేకపోవడమే ప్రధానమైన కారణమ న్నారు. దేశ జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలు చట్టసభలలో సరైన ప్రాతినిధ్యానికి నోచుకోలేదన్నారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణన జరగాలని ,చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లకేటాయించాలని డిమాండ్ చేశారు. అనేక ఉద్యమాలుజరుగుతున్నా కేంద్రం లో ప్రధాన మంత్రి మోడీ సర్కార్ నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహ రించడం శోచనీయమ న్నారు.లేనిచో బీసీల ఆగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా బీసీలు, అణగారిన వర్గాల ప్రజలందరూ చైతన్యంతో సంఘటితమై డిమాండ్ల సాధన కోసం రాబోవు కాలంలో లక్ష్యాలను సాధించేదాకా బలోపేతమైన ఉద్యమాలు నిర్మించేందుకు ఎలాంటి త్యాగాలకైనా సంసిద్ధంకావాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.



## 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి..



కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి హైటెన్షన్ వైర్ అంటున్నాడని , అసలు కరెంటే లేనప్పుడు హైటెన్షన్ వైర్ ఎందుకు అని ఎద్దేవ చేశారు. రేవంత్ రెడ్డి హైటెన్షన్ వైర్ లో కరెంటు లేదని చెప్పారు. రేవంత్ రెడ్డి కొత్తగా దేవుళ్లపై ఒట్టు వేసి ఓట్లు అడుగుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ నేతలు అర చేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చారని పేర్కొ న్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ఆరు నెలల్లోనే రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు జరుగుతాయన్నారు. కేసీఆర్ రాజకీయాలను శాసిస్తారని చెప్పారు. కడియం శ్రీహరి నయవంచన, ద్రోహం అని, కడియం శ్రీహరి, ఆరూరి రమేష్ లు విశ్వాస ఘాతకులని, కడియం శ్రీహరి నమ్మించి గొంతు కోశారని చెప్పారు.మందికి పుట్టిన బిడ్డలను మన బిడ్డలని చెప్పుకోవడం కాంగ్రెస్ , బీజేపి వాళ్ళ కు అలవాటే అని అన్నారు. ఉద్యో గాలకు మేము నోటిఫికేషన్లు ఇస్తే ఆయన ఉద్యోగాలిచ్చామని చెప్పుకుంటున్నారని అన్నా రు. శ్రీరాముడు అందరి వాడు, బిజేపి పార్టీ సభ్యుడు కాదన్నారు. కేసీఆర్ దేవున్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయలేదని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ పితృదేవోభ

## తల్లితండ్రుల పాదా పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 23,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని నంది నగర్ లోని గీతాంజలి హైస్కూల్లో జరుగుతున్నటువంటి తల్లిదండ్రుల పాదా పూజ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం యొక్క ఆహ్వానం మేరకు హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మంచి డాక్టర్ భూక్య మురళి నాయక్ ఈ కార్యక్రమాన్ని ఉదేశిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల యొక్క ఉత్వాల భవిష్యత్తు వారి యొక్క తల్లిదండ్రుల ఆధీనంలోనే ఉంటుందని తల్లిదండ్రులు తమ తమ పిల్లలకు ఒక మంచి మేధాశక్తిని ఇవ్వగలిగి ఎలాంటి చెడు వ్యసనాలకు పోనీవ్వకుండా మంచి క్రమశిక్షణతో వారికి ఒక మంచి చదువును





గనక అందివ్వగలిగితే వారి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దగల ఉత్తములుగా తల్లిదండ్రులు నిలిచిపోతారని ఎప్పుడు పిల్లల విషయంలో ఆజాగ్రత్త వహించకుండా ఎప్పటికప్పుడు వారి మీద శ్రద్ధ వహించి వారి యొక్క బాగోగులను ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ ఉండాలని చదువుతోపాటు వారికి సంస్కృతిని సాంప్రదాయాలను కూడా నేర్పిస్తే తల్లిదండ్రులకు వృద్ధాప్య జీవితంలో ఇలాంటి అనాధాశ్రమాలను ఆశ్రయించకుండా వారి యొక్క ఆధీనంలోనే ఉండే విధంగా తల్లిదండ్రులు పిల్లల యొక్క భవిష్యత్తు కార్యాచరణ తీర్చిదిద్దాలని వ్యాఖ్యానించార ఈ యొక్క కార్యక్రమం అనంతరం గౌరవ ఎమ్మెల్యే కి స్కూల్ యజమాన్యం శాలువతో సత్కరించారు స్కూల్ యజమాన్యం నిర్వహించినా మేధాశక్తి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను బహుకరించిన ఎమ్మెల్యే మురళీ నాయక్ ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం పిల్లల తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కాటారం, ఏప్రిల్ 23, మేజర్ సూర్య న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించి కొనుగోలు చేయాలని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ఆదేశించారు. మంగళవారం కాటారం మండలంలోని ధన్వాడ, రేగుల గూడెం, గంగారం గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి నాణ్యత ప్రమాణాలు మేరకు దాన్యం కొనుగోలు చేయాలని కోరారు. అకాల వర్షాలు సంభవిస్తున్నందున ధాన్యపురాశులు తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సాయంత్రం సమయాలలో ఆకస్మికంగా ఈదురుగాలులు, వర్షం సంభవించే అవకాశం ఉన్నందున ధాన్యపురాసుడు తడవకుండా టార్పలిన్స్ తో కప్పి భద్రపరచాలని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు.ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దుతు దరకంటే తక్కువకు విక్రయించొద్దని, ఎవరైనా తక్కువ ధరకు కొలుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా వ్యవసాయ అధికారులు సూచించిన తేదీల్లో కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులు ధాన్యం విక్రయాలకు కొనుగోలు కేంద్రాలకు తెచ్చినపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.విక్రయాలకు తెచ్చే ముందు తాలు, పొల్లు, పొట్టు వంటి వ్యర్థాలు లేకుండా శుభ్రపరిస్తే నాణ్యత పెరిగి మద్దతు ధర లభిస్తుందని ఆయన తెలిపారు. ఎలాంటి కటింగ్ లేదని 40.650 కిలోలు మాత్రమే బరువు వేయాలని కొనుగోలు కేంద్రాల ఇన్ ఛార్జ్ లను ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట సీఈవో సతీష్, సెంటర్ నిర్వాహకులు ఆమీన్, నిరంజన్, సాంబమూర్తి, రైతులు గద్దె దేవేందర్ రెడ్డి, లింగమూర్తి, తిరుపతి, మల్లయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.



# కోట గుళ్ళ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి

### కాకతీయుల శిల్ప సంపదని భావితరాలకు అందించాలి

### ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు

### ఆలయంలో ప్రత్యేక పూజలు

గణపురం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య:కోట గుళ్ళ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని కాకతీయుల శిల్ప సంపదని భావితరాలకు అందించాలని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు, పావన రాజ్యలక్ష్మి దంపతులు అన్నారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# నేడు జరిగే సీఎం సభను

# విజయవంతం చేయాలి



ఓట్ల కోసమే బిజెపి ఎస్సి వర్గీకరణ మంత్రం

ఎంపీ అభ్యర్థి కావ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలి

టీపీసీసీ రాష్ట్ర ప్రచార కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదే దయాకర్

గీసుగొండ మేజర్ న్యూస్ సూర్య :ఏప్రిల్ 23, గీసుగొండ మండలం ధర్మారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 16 డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా హాజరైన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదే దయాకర్ మాట్లాడుతూ ఈ నెల 24 న జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయడానికి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి న్యాయకత్వంలో కార్యకర్తలు, యువత, కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బిజెపి మోసపూరిత మాటలు ప్రజలు నమ్మవద్దని, ఓట్ల కోసమే ఎస్సీ వర్గీకరణ తీసుకొచ్చారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ జరుగుతుందని , రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ను అధికామెజారిటీతో గెలిపించాలని, రాహుల్ గాంధీ ని ప్రధాని చేయాలని కోరారు.కార్యక్రమంలో మాడిశెట్టి రాజయ్య,మహమ్మద్ జానీ, ,మసూద్ ,రాజు ,దాసరపు సారయ్య ,కొమ్ముల బిక్షపతి ,బిర్రు బాబురావు , ప్రసాద్ ,శ్యామ్, కృష్ణంరాజు సింగారపు రాజేష్ ,మెట్టు శ్రీను, రవీందర్ ,అనిల్, శివ ,రాజు దినేష్, పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు సమగ్ర కంటి పరీక్ష కార్యక్రమం



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 23 (మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సమగ్ర కంటి పరీక్షలను నిర్వహించి కళ్లద్దాలు, మెరుగైన వైద్య అవసరాలను ఉన్న విద్యార్థులను గుర్తించారు. వివరాలలోకి వెళ్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కమిషనర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు జాయింట్ డైరెక్టర్ జాతీయ అందత్వ నివారణ కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య విద్యార్థుల సమగ్ర కంటి పరీక్ష కార్యక్రమమునకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ములుగు జిల్లాలో ఈనెల 8 నుండి 23వరకు జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, బిసి హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న ఒకటి నుండి పది తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు వైద్యాధికారులచే నిర్వహించడం జరిగింది. ఇందులో మొత్తము 2647 కు గాను 1104 బాలురు 1543 బాలికలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. దృష్టి లోపం ఉన్న



పిల్లలను గుర్తించడం జరిగింది. ఇందులో మొత్తము 119కి కాను 39 మంది బాలురు 80 మంది బాలికలు వీరికి కళ్లద్దాలు అవసరమని నిర్ధారించి వారికి ప్రభుత్వంచే కళ్లద్దాలు ఇప్పించడానికి ఇండెంట్ పెట్టడం జరిగింది. 19 విద్యార్థులను కంటికి సంబంధించిన ఇతర సమస్యలను గుర్తించి వారిని ప్రాంతీయ కంటి ఆసుపత్రి వరంగల్ కు రెఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరహరి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ స్వప్న, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సుజాత, డాక్టర్ వెంకటేష్ మరియు కంటి పరీక్షల నిపుణులు రాజన్న, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.



కంఠ మహేశ్వరుని ఆలయ ప్రతిష్ఠ

కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి( ఏప్రిల్ 23) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కంఠమహేశ్వరుని ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మొక్కులు చెల్లించారు. ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు తీగల వీరస్వామి కమిటీ సభ్యులు రంగు కుమార్ దయాకర్ పుల్లూరు సమ్మయ్య మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలతి సోమేశ్వరరావు ఎంపీటీసీ మాడుగుల రాజు మాజీ ఉపసర్పంచ్ జనార్ధన్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు జితేందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకన్న సంపత్ ఏర్పుల శ్రీనివాస్ కరిమెళ్ళ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

## అన్ని వర్గాల సంక్షేమమే

## లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు

యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అలవాల కార్తీక్



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 23,మేజర్ న్యూస్ : అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అలవాల కార్తీక్ అన్నారు. హన్మకొండలోని 9వ డివిజన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నదని తెలిపారు. పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు అభద్రత భావంతో జీవించే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు ప్రేమను పంచుతుంటే, బిజెపి ప్రభుత్వం విద్వేషాలను రెచ్చగొడుతుందని విమర్శించారు. బిజెపి, బీఆర్ఎస్ కొంగ జపం దోస్తాన్ కు ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయని ఎద్దేవా చేశారు.నేటి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే జన జాతర సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఇసుక డంపులను స్వాధీన పరుచుకున్న తహసిల్దార్ నాగరాజు

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు రెవిన్యూ పోలీస్ అధికారులు

నర్సింహుల పేట ఏప్రిల్ 23 సూర్య మేజర్ న్యూస్. ఇసుక డంపులను స్వాధీన పరుచుకున్న తహసిల్దార్ నాగరాజు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు రెవిన్యూ పోలీస్ అధికారులు. మంగళవారం మండలంలోని కౌసల్యాదేంపల్లి గ్రామంలో ఇసుక అక్రమార్కులపై రెవిన్యూ పోలీస్ అధికారులు ఉక్కు పాదం మోపారు. కౌసల్య దేవి పల్లి గ్రామంలోవేరు వేరు ప్రదేశాలలో పోసిన అందాజా 57 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డబ్బులను స్వాధీన పరుచుకున్నారు. ఇట్టి ఇసుకను ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు వేలం వేస్తామని కావున ఎవరైనా ఇసుక కావాల్సిన వారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు. ఈ సమాచారం మండలంలోని గ్రామాల గ్రూప్ లకు చేరవేయగలరని కోరారు. కౌసల్యదేవుపల్లి గ్రామంలో ఈ క్రింద తెలిపిన ప్రదేశములలో ఇసుక డంపులు కలవు గండి కమలాకర్ ఇంటిదగ్గర 4 ట్రిప్పులు,క్రీడా ప్రాంగణం వద్ద 6 ట్రిప్పులు,కట్కూరి మోహన్ రెడ్డి ఇంటి దగ్గర 4 ట్రిప్పులు,కొత్త వెంకన్న ఇంటి పక్కన 10 టిప్పులు,కందుల శ్రీనివాస్ రెడ్డి ఇంటి వద్ద 4 ట్రిప్పులు,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి దొడ్లో 15 ట్రిప్పులు, కోలా మల్లయ్య ఇంటి వద్ద 7ట్రిప్పులు, గిదా కృష్ణా రెడ్డి ఇంటి వద్ద 4ట్రిప్పులు,గాడిపల్లి శ్రీశైలం ఇంటివద్ద 3 ట్రిప్పులు, మొత్తం 57 ట్రాక్టరు ట్రిప్పులు అక్రమ ఇసుకను తహసిల్దార్ కార్యాలయంలో వేలం వేస్తున్నట్లు తహసిల్దార్ నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ గండ్రాతి సతీష్,ఆర్ఐజి సైదులు, పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్,రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరూరి.రమేష్ గెలుపు కోరుతూ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు

### పూజా కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ తొర్రూర్ శాఖ అధ్యక్షులు పల్లె కుమార్



తొర్రూర్ ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక పాటిమీద హనుమాన్ మందిరం వద్ద బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి .రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు. నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పూసాల. శ్రీమాన్, మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి .రమేష్ గెలుపు వరంగల్ పార్లమెంట్ సమగ్ర అభివృద్ధికి నాంది అని తెలిపినారు. ఆరూరి. రమేష్ ను గెలిపిస్తే మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంట్ అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేసే సదవకాశం ఉంటుందని తెలిపారు. గుంటూరు కోడలు కావ్య నజీరుద్దీన్ కావాలో స్థానికుడు ఓరుగల్లు ముద్దుబిడ్డ ఆరూరి .రమేష్, కావాలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశం మొత్తం మీద బిజెపి మోడీ హవా కొనసాగుతోందని ఈసారి కచ్చితంగా 400 పైగా సీట్లు గెలిచి మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు .ఆరూరి గెలుపు కోసం బిజెపి శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తొర్రూర్ బిజెపి శాఖ అధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా మండల నాయకులు గడల.శేఖర్ గట్ల .భరత్, చలువాది .సత్యనారాయణ, రాయపూరం .రాజకుమార్, కాగు .నవీన్ ,జలగం .రవి, గంధం .రాజు, విజయ్ కుమార్, శ్రీనివాసాచారి ,కుమ్మరి కుంట్ల. శివ, శ్రీనాథ్, శ్రీనివాస్, హరీష్, శివ ,సాయి ,సిద్దు ,మనోజ్, శోభన్ ,సాయి ,వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## పాకనాటి ప్రతాప్ రెడ్డి పదవి విరమణ

పెద్దవంగర 23 సూర్య మేజర్ న్యూస్: చిన్న వంగర ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పాకనాటి ప్రతాపరెడ్డి పదవీ విరమణ కార్యక్రమం కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయ్ కుమార్ మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా వృత్తినే దైవంగా భావిస్తూ అంకితభావంతో పనిచేస్తూ ఎందరో విద్యార్థులను ఉన్నదులుగా తీర్చిదిద్ది నేడు పదవి విరమణ పొందుతున్న ప్రతాపరెడ్డి సేవలో అభినందనీయమని అన్నారు. టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సోమారం ఐలయ్య మరియు మండల అధ్యక్షులు చిక్కాల సతీష్ ఉద్యోగ విరమణ ఉపాధ్యాయుల కు టీపీటిఎఫ్ సంఘీ సంఘానికి తీరని లోటు అన్నారు వారి జీవితకాలం వరకు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు గతంలో పనిచేసిన అంకితభావంతో కలిగిన ఉపాధ్యాయుల స్ఫూర్తితో విధులు నిర్వహించానని నా ఉద్యోగ జీవితంలో సహకరించిన వారికి ధన్యవాదములు అన్నారు నేను పుట్టిన గ్రామంలో పదవి విరమణ పొందడం అదృష్టంగా భావిస్తున్నాను కార్యక్రమంలో కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ కస్తూరి నరేష్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు గుర్రం శేఖర్ వివిధ సంఘాల బాధ్యులు సోమయ్య ప్రభాకర్ రెడ్డి వెంకన్న జనార్ధన్ ఆంజనేయులు మురళి మధు రంజిత్ భీమా నాయక్ వెంకటేష్ ప్రకాష్ నాగమణి కవిత శ్రీనివాస్ అజయ్ యాకూబ్ రెడ్డి సి ఆర్ పి రంగన్న పాల్గొన్నారు.

## ముమ్మరంగావాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు



నెల్లికుదురు ఏప్రిల్ 23 మేజర్ న్యూస్(సూర్య) పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భాగంగాప్రతి వాహనాన్ని ముమ్మరంగాఅధికారులు తనిఖీ చేశారు.మంగళవారంమండల కేంద్రంలోని నెల్లికుదురు క్రాస్ రోడ్ వద్దస్టాటిక్ సర్వేలిమ్ టీం అధికారి కరణ్ సింగ్ వాహనాలనుతనిఖీ చేశారు.ఏ ఒక్క వాహనాన్ని వదలకుండాతనిఖీ చేస్తున్నామని అన్నారు.వారితోఏఎస్ఐయాకయ్య,పిసి యాకసాయిలు ఉన్నారు.

# వంద రోజుల కాంగ్రెస్ పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

పర్వతగిరి (ఏప్రిల్ 23 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రం లో వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. వరంగల్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్ పర్వతగిరి మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్దన్ గౌడ్ అన్నారం గ్రామ బిఆర్ఎస్ నాయకులకు కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్ ఎల్ ఎ నాగరాజు మాట్లాడుతు వంద రోజుల ప్రజాపాలనకు ఆకర్షితులై పార్టీ లో చెరిన ప్రతి కార్యకర్తను నాయకులను కంటికి రెప్పల కాపాడుకుంటానని,రేపు జరగబోయె బహిరంగ సభ ను విజయవంతం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని కోరినరు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అద్యక్షులు జట్టోత్ శ్రీనివాస్ నాయక్, ప్యాక్స్ డైరెక్టర్ జుల్లపెల్లి గంగాధర్ రావు, ఎంపీటీసీ





మహేంద్ర, మాజీ ఏఎంసి డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, సురేందర్ రావు, సతీష్ రావు, అజయ్ రావు,నిఖిల్ రావు,మల్లికార్జున్, కంటెం సుధాకర్, వంగ సాయికృష్ణ బొట్ల వెంకన్న, ధోనికేన కొమురయ్య మరియూ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నియోజకవర్గ అభివృద్ధికై కాంగ్రెస్‌లో చేరా

**నేటి సీఎం సభను విజయవంతం చేయాలి**

**ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయం**

**రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవాలి**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 23,మేజర్ న్యూస్(సూర్య):నేటి మధ్యాహ్నం మూడు గంటలకుమడికొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరికోరారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగెస్ పార్టీ ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడరు.ఈ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ పిసిసి చీఫ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅలాగే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, సీతక్క, ఏఐసీసీ, పీసీసీ, టీసీసీ ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారన్నారు.వరంగల్ పార్లమెంట్ పరిధిలోని 07 శాసనసభ నియోజకవర్గాల నుండి లక్షకు పైగా జన సమీకరణ చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంనుంచి 15 వేల మంది జన సమీకరణ చేయడం జరుగుతుందని అందులో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి 20 వేల మందిని సభకు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.పార్టీలు మారిన వారిలో తాను మొదటివాడిని అలాగే చివరి వాడిని కాదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్నీ అభివృద్ధి చేయడానికే తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.ప్రజలు మనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే వారు మనల్ని మరోసారి గుర్తిస్తారని పేర్కొన్నారు.

తాను పైన ఉన్నానని వేదికపై తొడలు కొట్టి మీసాలు దువ్విన వారు పాతాళంలో ఉన్నారన్నారు.తాను 30 ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రజలు అందుబాటులో ఉంటున్నానని తాను ఎస్సీ వర్గానికి చెందిన వాన్ని కాదని దివాన మాటలు మాట్లాడే వాళ్ళు వారి వద్ద ఆధారాలుంటే నిరూపించాలని సవాల్ విసిరారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కుల,మతాల రెచ్చగొడుతూదేశంలోని దళితులు ముస్లిం, క్రిస్టియన్ల పైన దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు.ముస్లింలను టెర్రరిస్టులుగా చిత్రీకరిస్తున్నారని, మణిపూర్ లో క్రిస్టియన్లపై దాడులు జరిపి మహిళలను నగ్నంగా నిలబెడుతుంటే ఒక జాతీయ పార్టీకి చెందిన ప్రధాని మోడీ స్పందించలేదని ఆరోపించారు.ఏది ఏమైనావరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమిష్టి కృషి, ప్రజల ఆశీర్వాదంతో రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు ఖాయమన్నారు.అదేవిధంగా దేశంలో 14 ఎంపీ సీట్లు గెలుచుకుని రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎంపీటీసీ గన్ను నర్సింహులు,గుర్రం రాజు, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపెల్లి లింగాజీ,జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ చందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, పట్టణాధ్యక్షుడు నీల శ్రీధర్, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న,తోట వెంకన్న,తెల్లాకుల రామకృష్ణ,గాదెపాక సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తీర్థం పుచ్చుకున్న పలు పార్టీల నాయకులు

**ప్రధాని మోడీతోనే అభివృద్ధి సాధ్యమన్న మండల నాయకులు**

**వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ బలోపేతడానికి కృషి చేయాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వరరావు**



బయ్యారం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల, కేంద్రానికి చెందిన బిఆర్ఎస్,తెలుగుదేశం పార్టీలకు సంబంధించిన సీనియర్ నాయకులు, నాయిని శ్రీను, కురియాల చంద్రయ్య మరియు ములక లక్ష్మయ్య, బిజెపి,బయ్యారం మండల అధ్యక్షులు రాసాల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా బిజెపి అధ్యక్షులు,యలమంచిలి వెంకటేశ్వరరావు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే కేవలం ప్రధానమంత్రి మోడీతోనే సాధ్యమని ఇతర పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో, సాధ్యం కావని వారన్నారు . ముచ్చటగా మూడోసారి కూడా నరేంద్ర మోడీని ప్రధాని కావాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని వారన్నారు. అలాగే బయ్యారం మండల ప్రాంతంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ గెలుపు కోసం మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కై కృషి చేయాలని కోరారు.

# అకాల వర్షం...అపార నష్టం

**ఏడాదిలో రావాల్సిన గాలి, ఉరుములు,**

**మెరుపులు ఒక గంటలోనే వచ్చాయి**

**పేదల పొట్ట కొట్టిన అకాల వర్షం**

**తీవ్ర గాలులకు విచ్ఛిన్నమైన పంట పొలాలు పచారి కొట్లు**

**నిస్సాయస్థితిలో రైతులు, చిరు వ్యాపారులు**

**చిరు వ్యాపారాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



బయ్యారం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో తీవ్రమైన ఈదుడు గాలులతో కురిసిన ఆకాల వర్షం అన్నదాతలను అడలెత్తించాయి, తీవ్ర ఎండలు కాస్తున్న సమయంలో, తీవ్రమైన మెరుపులు ఉరుములతో ఈ స్థాయి వర్షాలను ఊహించలేక రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. ఈ అకాల వర్షానికి మామిడి తోటలోనీ మామిడి కాయలు, కల్లాల్లో ఆరబోసిన మిర్చి, పసుపు,మరియు వరి ధాన్యం తడిసి ముద్దయింది.. ఇక చాలా చోట్ల వేలాది ఎకరాల మొక్కజొన్న చేను నేలకోరిగాయి. పలుచోట్ల ఈ గాలి దుమారానికి చెట్లు నేలకొరిగి విద్యుత్ తీగలు ధ్వంసమై విద్యుత్ కి తీవ్ర అంతరాయం కలిగించాయి... ఇదిలా ఉండగా మండల పరిధిలోని పలు గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు,రెక్కాడితే గాని, డొక్కాడని పరిస్థితిలో ఉన్నటువంటి నిరుపేదలు చిన్న చిన్న పచారి కోట్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్న నేపథ్యం లో ఇలాంటి అకాల వర్షానికి, ఈదురు గాలులకు, వారు బ్రతుకుతెరువు కోసం నిర్మించుకున్న గూడు విచ్చినం కావ డంతో నిస్సహాయ స్థితిలో పడిపోయారు. పొట్టకూటి కోసం పెట్టుకున్న కిరాణా షాపులు కళ్ళముందే గాలి దుమారాలకు ఎక్కడికక్కడే కళ్ళముందే కూలి పోతుంటే ఏం చేయాలో అర్థం కాని దీనస్థితిలో ఉన్న పచారి కొట్ల యజమా నులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రకృతి వైపరీత్యానికి ప్రభుత్వం నిరుపేదలైన వారికి పంట నష్టపోయిన రైతులకు మరియు చిరు వ్యాపార స్తులకు అండగా ఉండి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ వస్తే కరువే...ప్రజల గొంతుకనై ప్రశ్నిస్తా

**గ్యారంటీ లేని హామీల పై దొంగ ప్రమాణాలు**

**రైతును నమ్ముకుని ఓట్లడగుతుంది బిఆర్ఎస్ పార్టీ**

**దేవుళ్ళను నమ్ముకుని ఓట్లడగుతుంది బిజెపి**

**అవుట్ డేటెడ్ క్యాండెట్స్ కాంగ్రెస్,బిజేపి అభ్యర్థులు**

**ఎందరెదురొచ్చినా..ఏకమై గెలిపిస్తాం**

**బిఆర్ఎస్ శ్రేణులతో భారీ ర్యాలీ**

**హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

**నామినేషన్ దాఖలు చేసిన మాలోత్ కవిత**

**ఎమ్మెల్సీ, మాజీఎమ్మెల్యే లవర్గీయుల మధ్య కుదరని సయోధ్య**



మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా మాలోత్ కవిత నామినేషన్ వేశారు.తొలుత కురవి భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ ర్యాలీ గా ఎంపి అభ్యర్థి మాలోత్ కవిత కు సంఘీభావం గా బి ఆర్ ఎస్ శ్రేణులు తరలి వచ్చారు.పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజక వర్గాల మాజీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ముఖ్య నాయకులు కవితను బలపరుచగా మహబుబాబాద్ జిల్లా కలెక్టర్ అ్వత్ కుమార్ సింగ్ కు నామినేషన్ పత్రాలను అందజేశారు.అనంతరం ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపి అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే కరువే వస్తుందనన్నారు.సోషల్ మీడియాలో ఒక్క పిలుపుతో ఆశీస్సులందించడానికే నియోజకవర్గాలు కదిలాయని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు కావాలని ప్రజలు ఆశపడి,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్దపు హామీలకు ఆకర్షితులై గెలిపించారన్నారు. ఇప్పుడుప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు ఎందుకు వేశామాని గోసపడుతున్నరని అన్నారు. రైతుబంధు పెంచుడు దేవుడెరుగు ఉన్నది తుంచుతున్న కాంగ్రెస్ పార్టీ ని నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ లేని హామీలపై దొంగ ప్రమాణాలు చేస్తుందని ఎద్దేవా చేశారు.నా బలం బలగం పార్టీ కార్యకర్తలేనని గుర్తుచేసుకున్నారు.రాష్ట్రంలో కరువును తెచ్చి కాంగ్రెస్ పార్టీ, దేవుళ్ళ పేరుతో బిజెపి ఓట్లడుగుతుందని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ రైతును నమ్ముకుని ఓట్లడగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పరిస్థితి కాంగ్రెస్ పార్టీ వందరోజుల పాలనలో అగమ్యగోచరంగా మారిందని అన్నారు.గతంలో రైతన్న వర్షం పడకపోతే ఆకాశాన్నిచూసేది ఇప్పుడు కరెంట్ పోతే, కాళేశ్వరం నీళ్ళు రాకపోతే కెసిఆర్ వైపు చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ బిజెపి, అభ్యర్థులు రాజకీయంగా కాలంచెల్లిన నేతలని విమర్శలు చేశారు.కార్యకర్తలే నా బలం బలగం అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్,వద్దిరాజు రవిచంద్ర, తక్కెళ్ళ పల్లి రవీందర్ రావు,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, లక్కినేని సురేందర్,ములుగు ఇంచార్జి బడే నాగ జ్యోతి , జెడ్పీ చైర్మన్ ఆంగోతు బిందు,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి,బానోత్ రవికుమార్,జిల్లా సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, బజ్జూరి పిచ్చి రెడ్డి,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్, పాల్వాయి రాం మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**గెలిచిన నాయకులు దద్దమ్మలు .**
**ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్.**

కెసిఆర్ ఒక్క పిలుపిస్తే బిఆర్ఎస్ బలం బలగం వాలుతుందన్నారు. బీఆర్ ఎస్ ఓడినా కవిత గెలుపు తో తిరగి నిలబడుదామని అన్నారు.అందరికి సంక్షేమమే కెసిఆర్ ధ్యేయమని అన్నారు . మాయమాటలతో అలివికాని హామీలు అధికారం కోసమేనని ప్రజలు అనతి కాలంలోనే గమనించారని అన్నారు.

## గెలిచిన నాయకులు దద్దమ్మలంటూ

మొదటిసారి ముఖ్య మంత్రి హోదాలో మానుకోట కు వచ్చి ఒక్క హామీ ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు,బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాళోత్ కవిత కు నక్కకు నాగలోకానికి తేడా. ఉందని అన్నారు. ప్రజలు మనవైపు తిరిగి చూస్తున్నరని కవితను భారీ మెజారిటీతో గెలిపించి తీరుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.వర్గాలు ఏవున్నా కవిత ను గెలిపిద్దాం . ఎమ్మెల్సీ తక్కెళ్ళ పల్లి రవీందర్ రావు వర్గాలు ఏవున్నా కవిత ను గెలిపిద్దాం.తరువాత తేల్చుకుందామని ఎం ఎల్ సి తక్కెళ్ళ పల్లి రవీందర్ రావు అన్నారు.కవితను గెలిపించి కాంగ్రెస్ మెడలు వంచుదాం. . ఎమ్మెల్సీవద్దిరాజు రవిచంద్ర.. కవితని గెలిపించి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచుదామని వద్దిరాజు రవిచంద్ర అన్నారు.నాడు ఉధ్యమ కాలంలో తెలంగాణ ఎట్లున్నది, పదేళ్ళ బి ఆర్ ఎస్ పాలనలో తెలంగాణ ఎట్లయిందో ప్రజలు బేరీజు వేసుకోవాలని అన్నారు.కాళేశ్వర జలాలతో నిండు కుండ లా చెరువులు తలపించేవని అన్నారు.రైతుల పక్షపాతిగా కెసిఆర్. కృషితో కాళేశ్వరం నిర్మాణంతో తెలంగాణ సస్యశ్యామలం.అయిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అలివి కాని ఆరు గ్యారంటీలు,420 హామీలనుండి ప్రజలైతే తేరుకున్నారు.కాంగ్రెస్ను చీత్కరించుకుంటున్నారని ఆయన అన్నారు.కొట్లాడాలంటే బి ఆర్ ఎస్ ఎంపిలే ఉండాలి.బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ.పై గొంతును వినిపిస్తామని ఆయన అన్నారు. రైతన్నల కష్టాలు కెసిఆర్ ను గుర్తుచేస్తున్నాయి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ . రైతన్నల కరెంట్ కష్టాలు కెసిఆర్ ని గుర్తుచేస్తున్నాయని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవన్నారు.అయినా నిర్లక్ష్యముతో వహించొద్దు. ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందని అన్నారు.గత ఎన్నికల్లను సమీక్ష చేసుకుని ఈ ఎన్నికను సవాలుగా తీసుకొని కవిత ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దొద్దు బానోత్ శంకర్ నాయక్ మానుకోట మాజీ ఎమ్మెల్యే మానుకోట పార్లమెంటు అభ్యర్థిగా మాలోత్ కవిత గెలుపుకు అంతా సంసిద్ధమేనని అన్నారు..గతంలో కొందరు చేసిన పొరపాట్లు కార్యకర్తలు ఈ ఎన్నికల్లో చేయెద్దని , తల్లిపాలు తాగి రొమ్ము గుద్దొద్దని హితవు పలికారు. కాంగ్రెస్ హామీలను అమలు చేయడం లేదని, ప్రశ్నించే గొంతుకనవుతామనీ ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు.కాంగ్రెస్ బిజెపి పార్టీ అభ్యర్థులు డమ్మీ అభ్యర్థులే కాళీ క్యాసెటేనని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఎద్దేవా చేశారు. మహబుబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా వందకు వంద శాతం కవిత గెలుపు ఖాయమని ఆయన అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీ ల హామీలకు ప్రజలు ఆశపడి,ఇప్పుడు గోస పడుతున్నరన్నరని అన్నారు.కాంగ్రెస్ అబద్దపు హామీలు.తునికాకు వాయిదాలే.నని అన్నారు.తమపై తమకు నమ్మకం లేకనే రాములోరి పై అబద్దపు ప్రమాణాలు చేస్తున్నారని అన్నారు.నల్ల గొండ, సూర్య పేట జిల్లా లకు వెళ్ళకుండా భద్రాచలం లో డబుల్ బెడ్ రూం బొమ్మలును ఆవిష్కరించారు. కరువు తాండవిస్తున్న జిల్లాల్లో ప్రజలు తిరగబడుతారనే భయంతోనే భద్రాచలాన్ని కేంద్ర గా చేసుకున్నారని అన్నారు.అందని ద్రాక్ష పుల్లనే అన్నట్లు కాంగ్రెస్ వస్తే కరువే వస్తుందని ఆయన అన్నారు.యువతకు ముప్పైవేల ఉద్యోగాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చినవేనని ఇంటర్వ్యూ చేసి, ఎలక్షన్ కోడ్ తో నియామకాలు చేపట్టకపోవడంతో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మందికి పుట్టిన బిడ్డ మాకు పుట్టిన బిడ్డని ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు గుణపాఠం చెబుతారు.మాజీ మంత్రి రెడ్యానాయక్ రెండు లక్షల రుణమాఫీ చేయని కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు ఖచ్చితంగా గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్.అన్నారు.ప్రజలు బిఆర్ఎస్ కు ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఎవరి ఊరిలో వాళ్ళు మెజారిటీ చూపెట్టెందుకు కృషిచేసి మన.. పౌరుషాన్ని చూపిద్దామని అన్నారు.రేవంత్ రెడ్డికి తెలిసిపోయింది.. ఆగస్టు వరకు ఉంటాడోలేదో అనే అనుమానం ఆయనకే వచ్చి దొంగ ప్రమాణాలు చేస్తున్నారని ఆయన అన్నారు.మన తరుపున ప్రశ్నించేందుకు మాళోత్ కవితను గెలిపించాలని ములుగు జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు.ప్రతి ఒక్కరిని కలిసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లు ఏమైనవని ప్రజల్లో చైతన్యం నింపుదామని అన్నారు.




**మానుకోట కారు పార్టీలో లుకలుకలు .**
**ఇట్లైతే ఎలా ....మాలోత్ కవిత**
**ఎమ్మెల్సీ, మాజీఎమ్మెల్యే లవర్గీయుల మధ్య కుదరని సయోధ్య.**
**పరస్పర దూషణలకు దిగిన ఇరు వర్గీయులు .**

మానుకోట పార్లమెంటు అభ్యర్థిగా మాలోత్ కవిత మంగళ వారం నామినేషన్ దాఖలు చేశారు . అనంతరం ఎంపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కారు పార్టీ లో లుకలుకలు బయల్పడ్డాయి. వేదికమీదనుండే పరస్పర దూషణలకు దిగారు.చేతకాకుండా ఎవరూలేరని తేల్చుకుందామని సవాళ్లు విసురుకున్నారు.అసలేం జరిగిందంటే మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మాట్లాడుతూ గతంలో చేసిన పొరపాట్లు చేయవద్దు, తల్లిపాలు తాగి రొమ్ము గుద్దొద్దని అనగానే,ఎమ్మెల్సీ వర్గీయులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జెర్రిపోతుల వెంకన్న కల్పించుకుని వాగ్వాదానికి దిగడంతో ఒక్క సారిగా మానుకోట బిఆర్ఎస్ పార్టీ అంతర్గత విభేదాలు రచ్చకెక్కాయి.మాలోత్ కవిత కల్పించుకుని ఇట్లైతే ఎట్లా అంటూ,ఇరువుని సముదాయించడంతోవివాదంసద్దుమణిగినట్లైంది.



## ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర



పరకాల, ఏప్రిల్ 23, సూర్య న్యూస్: పరకాల పట్టణంలో మంగళవారం వీర హనుమాన్ శోభాయాత్ర అంగ రంగ వైభవంగా నిర్వహించారు. శక్తి పరాక్రమాలకు గుర్తింపు కలిగిన హ నుమంతుని జన్మదినం పురస్కరిం చుకొని విశ్వ హిందు పరిషత్ పరకాల నగర శాఖ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. పరకాల శ్రీ కుంకుమేశ్వరస్వామి ఆలయం నుండి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర పరకాల పుర వీధుల గుండా ఏబివిపి శక్తిస్థల్ నుండి కుంకుమేశ్వరస్వామి ఆలయం వరకు వీర హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ హిందు పరిషత్ పరకాల శాఖ కన్వీనర్ గండ్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా హిందు సమాజం కూడా తమ కుటుంబ సభ్యులందరికి హనుమాన్ చాలీసా పాఠించడం అభ్యసము చేయాలని కోరారు.సెక్యూలరిజం పేరుతో హిందు దేవతలను దూషిస్తున్న కుహాన మేధావుల మాటలను నమ్మకుండా దైవ స్మరణ చేయాలన్నారు. కార్యక్రమంలో పావుశెట్టి శేషు, కందుకూరి గిరి ప్రసాద్, శివప్రసాద్, దార్న సునీల్, దాసరి వెంకటేశ్వర్లు, కాచం గురుప్రసాద్, గాజుల నిరంజన్, సూర రఘు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రెవెన్యూ జిల్లాలో ఒక ఆగ్జిలరి పోలింగ్ కేంద్రం మంజూరు

### రెండు పోలింగ్ కేంద్రాల మార్పులు


హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: వరంగల్ రెవెన్యూ జిల్లాలో ఆగ్జిలరి ఒక పోలింగ్ కేంద్రం మంజూరు, రెండు పోలింగ్ కేంద్రాల మార్పులు చేయాల్సిందిగా కోరుతూ పంపిన ప్రతిపాదనలను కేంద్ర ఎన్నికల సంఘం మంజూరు చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు.వరంగల్ రెవెన్యూ జిల్లా 100- పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ లోని ఎంపీపీఎస్ సన్నూర్ లో గల 231 నంబర్ పోలింగ్ కేంద్రాన్ని వెంకటేశ్వర్ల పల్లె గ్రామ పంచాయతీ కు మార్పు చేసినట్లు, అదేవిధంగా104- పరకాల అసెంబ్లీ సెగ్మెంట్ లోని ఎంపీపీఎస్ అనంతారం లో గల 156 నంబర్ పోలింగ్ కేంద్రాన్ని కర్యకాయం, ఆనంతారం గ్రామపంచాయతీ కు మార్పు చేసినట్లు తెలిపారు. వరంగల్ రెవెన్యూ జిల్లాలోని వర్ధన్నపేట అసెంబ్లీ సెగ్మెంట్ లోని వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలోని ఎంపీ యుపిఎస్ రంధాన్ తండా 233 పోలింగ్ కేంద్రం లో 1129 ఓటర్లు ఉండగా, 233/ఏ చంద్రు తండా ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల సంఘం మంజూరు చేసింది. 233 పోలింగ్ కేంద్రంలో 1129 ఓటర్లు ఉండగా ఉపస్థితిలో ఉన్న 233 పోలింగ్ కేంద్రంలో 668 ఓటర్లు, ఆక్సిలరీ (అదనపు) పోలింగ్ కేంద్రమైన ఎంపీపీ ఎస్ చంద్ర తండాను 461 ఓటర్ల కొరకు కేటాయించారు.

### నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో

# కూలుతున్న బ్రిడ్జిలు

టేకుమట్ల ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య : అంతర్ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన ఓడేడు మానేరు వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి సరియైన నాణ్యత ప్రమాణాలు లేక నాసిరక నిర్మాణం చేపట్టడం వల్ల పిల్లర్లపై నిర్మాణంలో ఉన్న బీములు సోమవారం అర్ధరాత్రి వీచిన గాలికి విరిగిపడ్డాయి. అని ఈ విషయమై జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల ప్రజలు,పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నిర్మాణంలో ఉన్న ఓడేడు గర్మిళ్లపల్లి మానేరు వాగు బ్రిడ్జి గాలికి కూలిపోవడంపై స్థానిక ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణ క్రమంలో పిల్లర్లపై భీములను ఏర్పాటు చేశారని భీముల లెవలింగ్ కోసం పెట్టిన చెక్కలు పాడైపోవడంతో బీములు కింద పడ్డాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన అనేక ప్రాజెక్టులు వంతెనలు నాసిరకంగా నిర్మాణం చేశారని, కాలేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టు






సైతం నాసిరకంగా నిర్మాణం చేశారని, అలాగే ఓడేడు, టేకుమట్ల చలి వాగు బ్రిడ్జిలు కూడా నాసిరకమైన నిర్మాణం చేయడం వలన గత జూలై మాసంలో కురిసిన అతి భారీ వర్షానికి బ్రిడ్జి కూలిపోయిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మామూళ్ల మత్తులో అధికారులు కూరుకుపోయి ఉండటం వల్ల నాసిరకం నిర్మాణాలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందని, అధికారులు గుత్తేదారులు కుమ్మక్కై ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని, బ్రిడ్జి నిర్మాణ క్రమంలో ఉన్నప్పుడే ప్రమాదం జరిగిందని, బ్రిడ్జి నిర్మాణం పూర్తయినక బ్రిడ్జి కూలినట్లయితే పెద్ద ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగి ఉండేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గుత్తేదారుల కక్కుర్తి బుద్ధి వల్ల గర్మిళ్లపల్లి, ఓడేడు బ్రిడ్జి, టేకుమట్ల చలి వాగు పై నిర్మించుతున్న బ్రిడ్జిలు నాసిరకం నిర్మాణాలు జరిగి కూలిపోతున్నాయని, బ్రిడ్జిల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి బ్రిడ్జి నిర్మాణాల్లో జరుగుతున్న అవకతవకలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాగిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లీగల్ సేల్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరుతున్న వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేబడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన గ్యారంటిలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో మెజారిటి సాధిస్తోందని పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య విజయమే లక్ష్యంగా భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అతి త్వరలో బిఆర్ఎస్ కనుమరువు కానందుని అని అన్నారు.కడియం కావ్య మాట్లాడుతూ అడ్వకేట్స్ అందరు సమాజంలో ప్రభావితం చేసే వ్యక్తులు ఈ రోజు దేశంలో జరుగుతున్నా నియంతృత్వ ధోరణులు ఖండించాల్సిందిగా సెక్యులర్ భావాలు ఉన్న లాయర్లు ముందుకు రావడం చాల సంతోషమని ఇది మంచి పరిణామమని తన విజయనికి అందరూ సహకరించాలని





కోరారు.బిఆర్ ఎస్ పార్టీ లీగల్ సెల్ విభాగం ఉమ్మడి ఫౌండర్ నీల శ్రీధర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారులను పట్టించుకోకుండా ఒకే కమ్యూనిటీ కి సంభందించిన వారికి బాధ్యతలు ఇచ్చి వారు ఆర్థిక అభివృద్ధికి దోహదపడి తమలాంటి ఉద్యమకారులను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అన్ని రకములుగా తమ నష్ట పోయాము విసుగు చెంది వారి ధోరణి మారనందున పార్టీ మారుతున్నట్లు విల్లడించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. అడ్వకేట్స్ కు సంభందించి మ్యనిఫేస్తో చాల ప్రభావితం చేసింది ఈ ప్రభుత్వం వంద రోజుల పాలన ఒక పండగ లాగా ప్రజలు జరుపుకోవాలని అందరు సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులూ తొగరు జగన్మోహన్ రెడ్డి, హన్మకొండ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు తోట వెంకట రాజ్ కుమార్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ లీగల్ సెల్ చైర్మన్, కార్యదర్శి రావుల శ్రీనివాస్ రెడ్డి, పోతరాజు రవి, సీనియర్ నాయకులు సిటీ కాంగ్రెస్ లీగల్ సలహాదారుడు నల్ల మాహాత్మ, బార్ అసోషియేషన్ కార్యదర్శులు ముద్దస్సిర్, లాడే రమేష్ పోషిని రవీందర్, మునిగాల రవీందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.